# మాస్టర్‌మైండ్స్‌తో విట్ ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విట్ ఏపీ స్కూల్ ఆఫ్ బిజినెస్, మాస్టర్ మైండ్స్ మధ్య సిఏ కోర్సులపై అవగాహన ఒప్పందం జరిగింది. అమరావతిలోని విట్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విట్ వైస్ ఛాన్సలర్ ఎస్‌వి కోటారెడ్డి మాట్లాడుతూ మాస్టర్ మైండ్స్‌తో అవగాహన ఒప్పందం వల్ల అధ్యాపకులకు, విద్యార్థులకు సిఏ ఇంటిగ్రేటెడ్ కరిక్యులమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. బికాం కోర్సులో ఉత్తీర్ణత అయ్యే నాటికి విద్యార్థి సిఏ ఫౌండేషన్ పూర్తిచేస్తారని తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బికాం(ఫైనాన్స్) కోర్సును రూపొందించామని, ఈ కోర్సు 6 సెమిస్టర్లలో సిఏ సిలబస్ కూడా ఉంటుందని తెలిపారు.

ప్రజాశక్తి Sat, 17 A
epaper.pr